# <u>ఏలకుల మాల అలంకార పూజ</u>

1. **గురు ధ్యానం** ఈ శ్లోకం రెండు సార్లు చదవాలి. **గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః** (లేదా మీకు గురు మంత్రం ఉంటే ఆ గురుమంత్రం రెండు సార్లు చదవాలి)
2. **గణపతి ధ్యానం** 4 సార్లు చదవాలి. **శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం, ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే.** (లేదా గణపతి మంత్రాన్ని 4 సార్లు చదవాలి)
3. **ఆచమనం** ఉద్ధరిణతో కుడిచేతిలో నీళ్లు పోసుకుని, ఒక్కొక్కసారి **ఐం ఆత్మ తత్వాయ స్వాహా క్లీం విద్యా తత్వాయ స్వాహా సౌః శివ తత్వాయ స్వాహా** అని ఇలా మూడు సార్లు ఆచమనం (నీళ్లను పై పెదవికి తగలకుండా తాగడం) చేసి, **ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా** అని కొంచెం నీళ్లు కుడి చేతిలో పోసుకుని ఒక పళ్లెం లోకి వదిలిపెట్టాలి.
4. **ప్రాణాయామం** గాయత్రీ మంత్రము **ఓం భూర్భువః సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్.** ఎడమ నాసికా రంధ్రాన్ని కుడి ఉంగరం వ్రేలితో మూసి, కుడి నాసికా రంధ్రం ద్వారా గాలిని పీలుస్తూ గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (పూరకం) ఇప్పుడు కుడి నాసికను కూడా బొటన వ్రేలితో మూసి గాలిని పూర్తిగా బంధించి గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మనసులో చదవాలి (కుంభకం) ఎడమ నాసికా రంధ్రాన్ని తెరిచి గాలిని బయటకు వదులుతూ(కుడి నాసికను మూసే వుంచాలి) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో దవాలి (రేచకం) బయట గాలిని బంధించి గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (బహిః కుంభకం) ఇప్పుడు కుడి నాసికా రంధ్రాన్ని కుడి బొటనవ్రేలితో మూసి ఎడమ నాసికా రంధ్రం ద్వారా గాలిని పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (పూరకం) ఇప్పుడు ఎడమ నాసికను కూడా ఉంగరం వ్రేలితో మూసి గాలిని పూర్తిగా బంధించి, గాత్రీ మంత్రాన్ని రెండు సార్లు మనసులో చదవాలి (కుంభకం) కుడి నాసికా రంధ్రాన్ని తెరిచి గాలిని బయటకు వదులుతూ

(ఎడమ నాసికను మూసే ఉంచాలి) గాయత్రి మంత్రాన్ని ఒకసారి మనసులో చదవాలి (బహిః కుంభకం)

5. **సంకల్పము** అక్షతలు మీ కుడి చేతి పిడికిలిలోకి తీసుకోండి. తరువాత, ఆ కుడి చేతిని ఎడమ అరచేతిపై ఉంచండి. ఈ రెండు చేతులను మీ కుడి తొడపై ఉంచి, ఈ క్రింది విధముగా సంకల్పము చెప్పవలెను. **మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా , శ్రీ అలువేలుమంగా సమేతస్య శ్రీవేంకటేశ్వర అనుగ్రహ సిధ్యర్థమ్ ఏలా సుగంధమాల అలంకార పూజాం కరిష్యే** అని చెప్పి, చేతిలో ఉన్న అక్షతలు **శ్రీవేంకటేశ్వర విగ్రహం** వద్ద వేయాలి. (బియ్యం, పసుపు, ఒక చుక్క నెయ్యి కలిపి, అక్షతలు తయారు చేసుకోవాలి.)

6. **షోడశోపచార పూజః మూలమంత్రము ఓం నమో నారాయణాయ**
    1. **ఓం నమో నారాయణాయ ధ్యాయామి.**(అక్షతలు వేంకటేశ్వర విగ్రహం వద్ద ఉంచాలి)
    2. **ఓం నమో నారాయణాయ ఆవాహయామి.** (అక్షతలు లేదా పూలు వేంకటేశ్వర విగ్రహం వద్ద ఉంచాలి. ఘంటానాదం చేయాలి.)
    3. **ఓం నమో నారాయణాయ , నవరత్న సింహాసనార్థం పుష్పం/ అక్షతాన్ సమర్పయామి.**(అక్షతలు లేదా పూలు వేంకటేశ్వర విగ్రహం వద్ద ఉంచాలి.)
    4. **ఓం నమో నారాయణాయ , పాదయోః పాద్యం సమర్పయామి.** (స్వామి వారి పాద పద్మములు కడుగుతున్నట్లు భావన చేస్తూ, ఒక పువ్వుతో వేంకటేశ్వర విగ్రహం వద్ద నీళ్లు చల్లవలెను.
    5. **ఓం నమో నారాయణాయ , హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.** ( స్వామి వారి హస్త కమలములను కడుగుతున్నట్లు భావన చేస్తూ, ఒక పుష్పముతో వేంకటేశ్వర విగ్రహం వద్ద నీళ్లు చల్లవలెను.
    6. **ఓం నమో నారాయణాయ , ఆచమనీయం సమర్పయామి.** వేంకటేశ్వర విగ్రహం కి జలమును సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, ఉద్ధరిణ(చెంచా)తో వేంకటేశ్వర విగ్రహం వద్ద జలమును సమర్పించి, ఆ జలమును మీరు తీర్థముగా స్వీకరించవలెను
    7. **ఓం నమో నారాయణాయ ,స్నానం స్నపయామి.** (పుష్పముతో నీళ్లు లేదా పంచామృతము చల్లుతూ మూలమంత్రమును 8 సార్లు జపించవలెను.) (పంచామృతము అనగా, ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె మరియు చక్కెర కలిపిన మిశ్రమము.) sugar
    8. **ఓం నమో నారాయణాయ , వస్త్రార్థే పుష్పమ్ అక్షతాన్ సమర్పయామి.** ( వేంకటేశ్వర విగ్రహం కి వస్త్ర యుగ్మము

సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, రెండు పుష్పములను లేదా అక్షతలు వేంకటేశ్వర విగ్రహం వద్ద అర్పించవలెను.)

9. **ఓం నమో నారాయణాయ , ఆభరణార్థే పుష్పమ్ అక్షతాన్ సమర్పయామి.** ( వేంకటేశ్వర విగ్రహం కి ఆభరణములు అలంకరిస్తున్నట్లు భావన చేస్తూ వేంకటేశ్వర విగ్రహం వద్ద పుష్పములు లేదా అక్షతలు అర్పించవలెను.) **ఇక్కడ వీడియోలో చూపించినట్లు ఓం నమో నారాయణ అన్న మంత్రాన్ని చెబుతూ 27 ఏలకులతో మాల చేసి రెండు చేతులతో పట్టుకుని క్రింది మంత్రాలను చదువుతూ మూడవ మంత్రం చదువుతున్నప్పుడు మాలను స్వామి వారి మెడలో అలంకరించాలి (తరువాత వచ్చే శనివారం నాడు కొత్త మాలను అలంకరించిన పిదప పాత మాలను తీసి దాచాలి )**

శ్రియః కాంతాయ కల్యాణనిధయే నిధయేఽర్థినామ్ |
శ్రీవేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళమ్ || 1 ||
మంగళా శాసనపరైర్-మదాచార్య పురోగమైః |
సర్వైశ్చ పూర్వైరాచార్యైః సత్కృతాయాస్తు మంగళమ్ ||2||
**సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే**
**శరణ్యే త్రంబకే దేవీ నారాయణి నమోస్తుతే ||3||**

10. **ఓం నమో నారాయణాయ ,గంధం ధారయామి.** (వేంకటేశ్వర విగ్రహం మెడకు గంధము పూయునట్లు భావన చేస్తూ, వేంకటేశ్వర విగ్రహం వద్ద గంధము సమర్పించవలెను.)

11. **ఓం నమో నారాయణాయ , పుష్పాణిమ్ కుంకుమాన్ పూజయామి.** ( ఓం నమో నారాయణాయ అని 8 సార్లు జపిస్తూ, పుష్పములు లేదా కుంకుమతో వేంకటేశ్వర విగ్రహం వద్ద పూజ చేయాలి.)

12. **ఓం నమో నారాయణాయ , ధూపమాఘ్రాపయామి.** ( అగరువత్తులు వెలిగించి అగ్నిని ఆర్పివేసి, ధూపమును స్థాన ద్వారము వద్ద చూపించవలెను.)

13. **ఓం నమో నారాయణాయ ,దీపం దర్శయామి.** ( వేంకటేశ్వర విగ్రహం వద్ద దీపమును చూపుతూ, ఓం నమో నారాయణాయ అని చదువవలెను. దీపమును వృత్తాకారములో వేంకటేశ్వర విగ్రహం మొత్తమునకు చూపవలెను.)

14. **ఓం నమో నారాయణాయ , నైవేద్యం నివేదయామి.** ( ఒక పళ్లెములో పళ్లు, పక్వాన్నములు (వండిన పదార్థములు) అప్పుడే

వండిన తీపి పదార్థములను నైవేద్యముగా ఉంచి, ప్రదక్షిణంగా నీళ్లను చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను. ఓం భూర్భువస్సువః తత్సవితురువరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్, ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువఃస్సువరోం నైవేద్యం పై ఒక చుక్క నీరు చల్లి, అమృతమస్తు అని అనవలెను. తరువాత ప్రదక్షిణంగా నీళ్లను నైవేద్యం చుట్టూ చల్లుతూ, **అమృతోపస్తరణమసి సత్యంత్వర్తేన పరిషించామి (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు) అమృతోపస్తరణమసి ఋతంతా త్వర్తేన పరిషించామి ( రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)** అని చెప్పి, క్రింది  మంత్రాలను చదువుతూ దేవికి నైవేద్యం సమర్పించవలెను.

**ఓం ప్రాణాయ స్వాహా**
**ఓం అపానాయ స్వాహా**
**ఓం వ్యానాయ స్వాహా**
**ఓం ఉదానాయ స్వాహా**
**ఓం సమానాయ స్వాహా**
**ఓం బ్రహ్మణే స్వాహా**

అంటూ నైవేద్యం సమర్పించాక, వేంకటేశ్వర స్వామి  కి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, **మధ్యే మధ్యే పానీయం సమర్పయామి** అని మంత్రము చదువుతూ, వేంకటేశ్వర విగ్రహం వద్ద ఒక ఉద్ధరిణ శుద్ధోదకం( మంచి నీరు ) సమర్పించవలెను. తరువాత, నైవేద్యం పెట్టిన పళ్లెము చుట్టూ నీటిని అపసవ్య దిశలో చల్లుతూ, **అమృతమస్తు అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి** అని మంత్రము చెప్పవలెను. **హస్తౌ ప్రక్షాళయామి.** అని మంత్రము చదువుతూ, వేంకటేశ్వర విగ్రహం  హస్త కమలములను కడుగుతున్నట్లు భావన చేస్తూ, ఒక పుష్పముతో వేంకటేశ్వర విగ్రహం వద్ద నీళ్లు చల్ల వలెను. **పాదౌ ప్రక్షాళయామి.** అని మంత్రము చదువుతూ, వేంకటేశ్వర విగ్రహం  పాద పద్మములను కడుగుతున్నట్లు భావన చేస్తూ, ఒక పుష్పముతో వేంకటేశ్వర విగ్రహం వద్ద నీళ్లు చల్ల వలెను.

15. **ఓం నమో నారాయణాయ , మంత్రపుష్పం సమర్పయామి.**వేంకటేశ్వర విగ్రహం వద్ద పుష్పములు, అక్షతలు ఉంచుతూ,  **ఓం నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహీ, తన్నో విష్ణుః ప్రచోదయాత్ ఓం మహాలక్ష్మ్యైచ ధీమహీ, తన్నో లక్ష్మీ ప్రచోదయాత్** అని చెప్పవలెను.

16. **ఓం నమో నారాయణాయ , ఆనంద కర్పూర నీరాజనం దర్శయామి.** ( హారతి కర్పూరం వెలిగించి వేంకటేశ్వర విగ్రహం వద్ద చూపించవలెను. పళ్లెంలో ఒక చుక్క నీరు ఉంచిన తరువాత, హారతి యొక్క ఉష్ణాన్ని(వేడిని) రెండు చేతులతోటి కళ్లకు అద్దుకొంటూ, రక్షాం ధారయామి అని చెప్పవలెను. క్రింది మంత్రం పఠిస్తూ, మీ కుడి చేతిలో అక్షతలు తీసుకుని, అక్షతలపై సన్నని ప్రవాహంలా నీరు పోయాలి. నీరు మరియు అక్షతలు, మధ్య మరియు ఉంగరాల వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక ప్లేట్ లోనికి ప్రవహించేటట్లు వదలాలి.

**మంత్రహీనం క్రియా హీనం భక్తి హీనం శ్రద్ధా హీనం ద్రవ్య హీనం శ్రి అలువేలుమంగా సమేతస్య శ్రీవేంకటేశ్వర స్వామి , యత్ పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే. మయాకృత ఏతత్ పూజా సర్వం అలువేలుమంగా సమేతస్య శ్రీవేంకటేశ్వర స్వామి అర్పణమస్తు**

**ఓం పూర్ణమథః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే, పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే.**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**